కొత్తూరుపై కార్పొరేట్ సంస్థల కన్ను?

విశాలాంధ్ర - కొత్తూరు : నాలుగు రోడ్ల కూడలిగా నుండి పక్కన ఒడిస్సా రాష్ట్ర సరిహద్దు గ్రామాలున్న కొత్తూరు తమ వాణిజ్యానికి అనుకూలంగా ఉంటాయని భావించడంతో ఇక్కడ వ్యాపార సంస్థలు నెలకొల్పడానికి సిద్ధమవుతున్నాయి. వాణిజ్య పరంగా శరవేగంతో పరుగులేడుతున్న కొత్తూరులో ఇప్పటికే ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ స్మార్ట్ పాయింట్ పేరుతో కొత్తూరులో భారీ షాప్‌ను నెలకొల్పే దిశగా ముందుకు సాగుతుతోంది. మరి కొద్ది రోజుల్లో స్మార్ట్ పాయింట్ వాణిజ్య లావాదేవీలు ప్రారంభం కానున్నాయి అదే విధంగా ట్రెండ్స్, డిమార్ట్ సంస్థలు కూడా కొత్తూరులో తమ వ్యాపారాలు నెలకొల్పడానికి తగిన సముదాయాలను (కాంప్లెక్స్‌లు) వేటుకులాటలో ఉన్నాయి, ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కొత్తూరులో వ్యాపారాలు కోసం. అడుగు. పెడు తుండంతో కొత్తూరుతో పాటు పరిసర గ్రామాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందే అవకాశాలు న్నాయి, అని పలువురు భావిస్తున్నారు.

ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జేసీఐ శ్రీకాకుళం గ్రీన్ సిటీ అధ్యక్షులు మణిశర్మ ఆధ్వర్యంలో సెల్యూట్ ద సైలెంట్ వర్కర్‌లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.లక్ష్మణరావుని సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ మా డిపార్ట్మెంట్ లోనే కాకుండా మేము చేసిన సేవలకు జేసిఐ చాంబర్ ఇంటర్నేషనల్ లాంటి గొప్ప సంస్థలు గుర్తించి అభినందించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. అతిథిగా హాజరైన సేనేటర్ పాలిశెట్టి మధుబాబు మాట్లాడుతూ జెసిఐ ఇండియా ఆదేశాల ప్రకారం సెల్యూట్ ద సైలెంట్ వర్కర్స్ ప్రోగ్రాంలో భాగంగా నిజాయితీ గా డ్యూటీ చేసుకుంటూ వారి పరిధిలో సమాజానికి సేవ చేస్తూ నిజాయితీ గా విధులు నిర్వహిస్తున్న సమాజానికి ఉపయోగపడుతున్నారో వారిని ప్రతి నెల గుర్తించి ఉద్యోగులను గౌరవించడం జరుగుతుందన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ మరిన్ని ఉన్నత సేవలు చేసి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజేశ్వరి, గుడ్ల మల్లేశ్వరరావు, యోగేశ్వరరావు, చేయూత వెంకటలక్ష్మి, ఎల్ లక్ష్మణరావు, సాయిబాబా, సుబ్రమణ్యశర్మ, అనురాఘ, టెక్కెమ్ రాంగోపాల్, మణి కంత, కృష్ణకుమారి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఒక అభ్యుదయ దిక్సూచి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఘనమైన చారిత్రక నేపథ్యం ఉన్న విశాలాంధ్ర అనేది ఎంతో మంది అభ్యుదయ రచయితలకు, పాత్రికేయులకు ఒక దిక్సూచి అని పలువురు వక్తలు కొనియాడారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రింట్ ఈ ఏడాది ముద్రించిన నూతన క్యాలెండర్ను ఆదివారం రచయితల సంఘం సభ్యులు ఆవిష్కరించారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలోని దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్లో నిర్వహించిన అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ మహాసభ అనంతరం ఈ క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది. క్యాలెండరు పై ముద్రించిన నెల్సన్ మండేలా, ఫెడల్ క్యాస్ట్రోల చిత్రాలు క్యాలెండరుకు ఆకర్షణంగా నిలిచాయి. ఈ ఆవిష్కరణలో ఐజేయు నాయకులు, నవలరచయిత, కవి,నల్లి ధర్మారావు, రచయిత అట్టాడ అప్పలనాయుడు, ఐఎస్సియుఎఫ్ అధ్యక్షులు సనపల నర్సింహులు, సిపిఐ నాయకులు గురుగుబెల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైలు పున: ప్రారంభం పట్ల హర్షం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పలాస విశాఖపట్నం ప్యాసింజర్ రైలు పున ప్రారంభించడానికి కృషి చేసిన పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు సంతబొమ్మాలి మండలం తెలుగు యువత హర్షం వ్యక్తం చేశారు. కొంతకాలం క్రితం ఈ ప్యాసింజర్ రైల మళ్లీ పునః ప్రారంభించాలని స్థానిక యువకులు ఎంపీ రామ్మోహన్ నాయుడుకి వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఎంపీ రైల్వే శాఖకు చెందిన ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవడం పట్ల యువత అభినందనలు వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈనెల 15 నుంచి ఈ రైలు పునరుద్ధరణ జరుగుతుందని రైల్వే ఉన్నత శాఖ అధికారులు ఎంపీకు లేఖ పంపించడం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేసి ఎంపీ రామ్మోహన్ నాయుడుకు దుస్సాలువులు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీనామృతంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ముద్దాడ గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు చేప బెల్లం ద్రావణం తయారు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ ఈ ద్రావణం తయారీలో ఖర్చు ఏమి ఉండదని, ఈ మీనామృతం పంటకు ఉపయోగించడం వలన పంట యొక్క నాణ్యత ప్రమాణం పెరుగుతుందన్నారు. అలాగే దిగుబడి పెరుగుతుందని, ఇది పంటకు గ్రోత్ ప్రమోటర్‌గా ఉపయోగ పడుతుందన్నారు. రైతులకు మీనామృతంపై, అరుణ, ధనలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అప్పలనరసయ్య, రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్ భద్రాచలానికి మాతృవియోగం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని దూగాన పుట్టుగ గ్రామ పంచాయతీ సర్పంచ్ దుగాన భద్రాచలం మాతృమూర్తి దూగాన సరోజనమ్మ (82) శనివారం మృతి చెందారు. వయో భారంతో ఉన్నప్పటికీ తన పనులు తాను చేసుకుంటూ ఆనందంగా గడిపేదని ఒక్కరోజులోనే అనారోగ్యానికి గురై మృతి చెందిందని సర్పంచ్ భద్రాచలం తెలిపారు. ఈ మేరకు ఆమె మృతికి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎంఎల్ఏ సాయిరాజ్, ఏపిజి అండ్ బిసి చైర్మన్ నర్తు రామారావు, బెజ్జీ పుట్టుగ సర్పంచ్ నారాయణస్వామి, శ్రీ శయన సంఘము ప్రతినిధులతో పటు పలువురు నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

ఇంటర్‌నేషనల్ కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థునిల ప్రతిభ

విశాలాంధ్ర - హిరమండలం : 6వ ఇంటర్‌నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 అండర్-11 సంత్సర విభాగంలో హిరమండలం కస్తూరిబా బాలికల విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న టి.గీతాశ్రీ, టి.గుణశ్రీలు థర్డ్ స్థానంలో ప్రతిభ సాధించారని కేజీబీవీ ఎస్ఓఎస్ కృష్ణవేణిలు విశాలాంధ్రకు తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలోని స్వర్ణ భారతిలో జరిగిన ఇంటర్‌నేషనల్ కరాటే మీట్‌లో విద్యార్థునిలు ప్రతిభ కనబర్చారు. ఈ కరాటే పోటీలకు భారత దేశం, బంగ్లా దేశ్, నేపాల్, బూటాన్, శ్రీలంక, దేశాలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్‌నేషనల్ కరాటే పోటీలలో మూడవ స్థానం సాధించిన టి గీతాశ్రీ, టి.గుణశ్రీ లను తోటి విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు పలువురు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా బుద్ధుని విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శాంతి దూత గౌతమ బుద్ధుని విగ్రహాన్ని విశాఖ కమిషనర్ శ్రీకాంత్, ఇన్కమ్ టాక్స్ ప్రాంతీయ అధికారి సత్యనారాయణ రాజులు ఆదివారం ప్రారం భించారు,. అంతకు ముందు కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి లో నున్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహాన్నికి ఉన్నతాధికారులిద్దరు పూ మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తూరు హైస్కూల్‌లో 1989, 1990 విద్యా సంత్సరంలో తనతో చదువుకున్న క్లాస్మేట్స్‌తో సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

సచివాలయం ఎంప్లాయిస్ కేలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : స్థానిక దాసరి నాగభూషణరావు క్రాంతిభవన్‌లో చింతాడ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన అరసం జిల్లా మహాసభలో డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచి వాలయం ఎంప్లాయిస్ (డిఎవివి డబ్లు యస్ఇ) 2023 వ సంవత్సరం కేలండర్ సీనియర్ జర్నలిస్టు, కవి అరసం జిల్లా అధ్యక్షులు నల్లి ధర్మారావు, జర్నలిస్టు అరసం జిల్లా కార్యదర్శి చింతాడ కృష్ణారావు, కవి అట్టాడ అప్పలనాయుడు మరియు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యులు గురుగుబెల్లి కిరణ్ కుమార్ తదితరులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ వామపక్ష భావజాల కుటుంబానికి చెందిన కిరణ్ కుమార్ కు విజయనగర అధ్యక్ష పదవి కట్టబెట్టడం వలన ఆ సంఘానికి మంచి సేవలు అందిస్తూ తోటి ఉద్యోగుల మన్ననలు పొందగలడన్నారు. ఈ కార్యక్రమంలో అరసం నాయకులు పాల్గొన్నారు.

సామాజిక పురోగమనమే అభ్యుదయం : ప్రముఖ రచయిత అట్టాడ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సమాజాన్ని ముందుకు నడిపించడం, వివక్షతలు లేని సమాజం కోసం కృషి చేయడమే అభ్యుదయమని ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు అన్నారు. ఆ ఆశయంతోనే 80 ఏళ్ల నుంచి అభ్యుదయ రచయితల సంఘం సాహిత్యం ద్వారా కృషి చేస్తుందని చెప్పారు. ఆదివారం స్థానిక క్రాంతి భవన్ లో జరిగిన అరసం జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కళింగాంధ్ర నవల గురించి మాట్లాడారు. బలివాడ కాంతారావు, ఘండికోట బ్రహ్మాజీరావు, రావిశాస్త్రి వంటి రచనల్లోని కళింగాంధ్ర వెనుక బాటుతనం, దోపిడీ, అమాయకత్వం, వలసలు, వర్తమాన స్థితి గతులను అట్టాడ వివరించారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా అధ్యక్షుడు నల్లి ధర్మారావు తెలుగు సాహిత్య రంగ చరిత్రలో ఉత్తరాంధ్ర పాత్రను వివరించారు. ఈ సభలో కథ గురించి దాసరి రామచంద్రరావు, ప్రాచీన సాహిత్యం గురించి గార రంగనాథం, రంగస్థలం గురించి చిట్టి వెంకటరావు, అవధాన సాహిత్యం గురించి మరడాన శ్రీనివాసరావు, బుర్రకథపై పేడాడ ధనుంజయరావు, హరికథపై బుసకల రంగారావు భాగవతార్, గురజాడ దృక్పథం పై పత్తి సుమతి మాట్లాడారు. సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాస్ ,తెరవే అధ్యక్షుడు ఉత్తరావిల్లి నాగేశ్వరరావు ,ఇస్కఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బుడుమూరి శ్రీరామ మూర్తి, విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ జామి భీమశంకరరావు,డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, జిల్లా అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు, జర్నలిస్టుల సంఘ రాష్ట్ర నాయకుడు ఎన్.ఈశ్వర రావు సందేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో అరసం జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ జ్యోతి ఫ్రెడరిక్, జిల్లా కార్యదర్శి కలమట దాసుబాబు, ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి జివి నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రతిభతో ఉన్నతమైన భవిష్యత్తు

విశాలాంధ్ర - సోంపేట : 10వ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ సాధించి తద్వారా ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని వక్తలు పేర్కొన్నారు. సోంపేటలో శ్రీశయన చైతన్యదీపిక ఆధ్వర్యంలో ఆదివారం ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి చదువుతున్న ఇంగ్లీష్, తెలుగు మీడియం పేద విద్యార్థులకు ఎంతో ఉపకరమైన స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి చదువుల ప్రయాణంలో పదవ తరగతి ఎంతో కీలకమైనదని అన్నారు. ఇటువంటి దశలో ప్రణాళికాబద్ధంగా పట్టు దలతో మరో రెండు నెలల్లో జరగబోయే పరీక్షలకు చక్కగా సన్నద్ధం కావాలని అన్నారు. మంచి ప్రతిభ సాధించడం ద్వారా ఉన్నత చదువులలో కూడా మంచిగా రాణించి అత్యున్నతమైన లక్ష్యం వైపు వెళ్లవచ్చని అన్నారు. ఈ సందర్భంగా

స్టడీ మెటీరియల్ దాతలు డాక్టర్ ఎ.వి.రామ కృష్ణ, పొడుగు కామేష్, దుద్ది బాలరాజు, దేవాడ మోహనరావులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దుద్ది వీర్రాజు, బీన ఆనంద్, బల్ల బాబూరావు, దుద్ది శ్రీనివాస్, పొడుగు కామేష్, దుద్ది బాలరాజు, బల్ల జానకిరావు, జాక కేశవరావు, పొందూరు రాజు, బంజు లోకనాథం, దూగాన లోకనాథం, బత్తిన హేమాచలం తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ హాస్పిటల్ ప్రారంభించిన రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : నగరంలో డే అండ్ నైట్ జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం విశాఖపట్నం వారి నాలుగో బ్రాంచ్ ఐవీఎఫ్ హాస్పిటల్ లో రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ మృదులను అభినందించారు. మీ సేవలు శ్రీకాకుళంలో ప్రజలకు అందించాలని ఆమెని కోరారు. ముందుగా మంత్రి ధర్మాన ప్రసాద్ రిబ్బన్ కటింగ్ చేసి హాస్పిటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత, శ్రీకాకుళం మాజీ చైర్పర్సన్ పద్మావతి, మండవెల్లి రవి, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయంలో సహాయకుల సమావేశం

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ సహాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రబీ పంటలకు గిట్టుబాటు ధరతోపాటు, భీమా ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఈ- క్రాప్ నమోదు పూర్తి చేయాలని ఏటికే సురేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈక్రాప్ నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఎస్టీటి గణేష్, ఏఎసి బి సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని నెహ్రూ యువకేంద్రం యూత్ ఆఫీసర్ కేవీ ఉజ్వల్ అన్నారు. మండలం ధర్మవరం గ్రామంలో శ్రీ అసిరితల్లి యువజన సంఘం 10వ వార్షికత్సవంలో భాగంగా ఆదివారం ఎచ్చెర్ల బ్లాక్ స్థాయి వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంటులతో యువతలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లు కన్నబాబు, రుప్ప రమేష్, పొన్నాడ స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వంచిరెడ్డి కృష్ణారావు, యువజన సంఘం అధ్యక్షుడు రుప్ప లక్ష్మీనాయుడు, బాన్న వెంకటరావు, చల్ల అప్పల సూరి తదితరులు పాల్గొ న్నారు. ఈ పోటీల్లో 18 జట్లు పాల్గొన్నాయి.

మృతి చెందిన ఉపాధి వేతనదారుకు 25 లక్షలు అందించాలి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధి వేతన దారుల కుటుంబానికి ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం ఎక్స గ్రేషియా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆదివారం ఆమదాల వలస మండలం మందాది గ్రామంలో శనివారం నలుగురు మహిళలు ఉపాధి హామీ పనికి వెళుతుండగా ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్లో మరణించడం జరిగింది అనిఆయన తెలిపారు. ఈ విషయం తెలుసుకుని ఆ గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మరణించిన మహిళలందరూ నిరుపేద కుటుంబీకులని వారి మరణముతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయిలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళలు లారీ ప్రమాదంలో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి అని ఆయన తెలిపారు. యాక్సిడెంట్ జరిగిన సమయంలో ప్రక్క గ్రామంలో గడపగడపకు వైయస్సార్ కార్యక్రమం చేపడుతున్న స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయినటువంటి తమ్మినేని సీతారాం ఆ గ్రామాన్ని సందర్శించి మరణించిన వారి కుటుంబ సభ్యులను ఒదార్చడానికి కూడా ఆయనకు సమయం దొరకలేదంటే పేదల పట్ల దళితులు పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

విద్యా కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

విశాలాంధ్ర - పలాస : విద్యా కార్పొరేటీకరణకు ఉద్యమించాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం పలాసలో పిడిఎస్‌యు కార్యా లయం ఆవరణలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ పరిస్థితులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తుందని అన్నారు. విద్యా రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వలన స్వదేశీ విశ్వవిద్యాలయాలు ఉనికిని కోల్పో తాయని, దీనిని వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ముందుగా బిగిపిడికిలి జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్ భాష ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎం.వినోద్, జిల్లా అధ్యక్షులు రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు, కూర్మారావు, భీమన్న, విజయ్‌లు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన వైఎస్ ఎంపీపీ, మండల కో ఆప్షన్ మెంబర్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌కె. మహ్మద్ అలీను తన కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామక్రిష్ణ, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్ రాజుబాయ్‌లు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకు దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహ్మద్ ఆలీ మాట్లాడుతూ లా అండ్ అదర్‌లో అన్ని పార్టీల నాయకులు తనకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుడు ఎంపీటీసీ చుక్క లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజగోపురం శంకుస్థాపన

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలో శ్రీసత్యన్నా రాయణస్వామి వారి దేవాలయం రాజగోపురం శంకు స్థాపన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఇచ్ఛాపురం వైసీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలతో పాటు సర్పంచ్‌నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకట రమణ, ఉత్తరాల వెంకన్న, లక్ష్మినారాయణ, బంగారు నారాయణరావు, పొడుగు కామేష్, బైరి సూరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - పలాస : బీజేపీ పార్టీని బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మాజీ ఎం.పి డాక్టర్ కణితి విశ్వనాథం అన్నారు. ఆదివారం పలాసలో శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నిక అధ్యక్షులుగా బిర్లంగి ఉమామహేశ్వరరావు, సభ్యులను రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎల్.సి పి.వి.ఎన్.మాధవరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పార్టీ అభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో అట్టాడ రవిబాబ్జీ, పూడి తిరుపతిరావు, కె.బాలక్రిష్ణ, పాలవసల వైకుంటరావు, సనపల సంఘంనాయుడు, మంగి లక్ష్మిరెడ్డి, వల్లంపాటి ప్రసాద్, ఎ.రాజేష్, బి.హెచ్.లింగరాజు, బూరి నరేంద్ర, పూడి బాలదిత్య, నడుపూరి లక్ష్మినారాయణ, శిష్టు మురళీలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం నారాయణపేట గ్రామానికి చెందిన జుత్తు రూప ఇటీవల భర్త, కుమారుడులు మృతి చెందారు. నిరుపేదైన రూప ఆర్థిక ఇబ్బందులతో కుమార్తెను చదివించలేక పోతుంది. ఈ విషయంతో ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు రూప కుమార్తె జుత్తు పూజా చదువుకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం చదువుకు కొంత వరకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, తిరుపతి, ప్రశాంత్, రాహుల్, షన్ముఖరావు, ఈశ్వరరావులు పాల్గొన్నారు.

రోణంకి కుటుంబానికి మంత్రి సీదిరి పరామర్శ

విశాలాంధ్ర - కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీను గారి అమ్మ పెరసపాడు గ్రామంలో ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మృతుని కుటుంబానికి పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. మంత్రితో పాటు పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఉన్నారు.

ఘనంగా సాముహిక కుంకుమార్చనలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఆదివారం బెల్లుపడా శివానందగిరిపై పండగ వాతావరణం నెలకొంది. శుద్ధికొండపై ఏర్పాటు చేసిన విజయగణపతి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, త్రినాధస్వాముల ఆలయాల వార్షి కోత్సవ వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుండి మూల విరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు అర్చనలు జరిపించారు. సుమారు 200మంది మహిళలలో నిర్వ హించిన కుంకుమార్చన ప్రత్యేకతను సంతరించుకుంది. పసుపుకొమ్ములతో శ్రీచక్రర్చాన, పూర్ణాహుతి అనంతరం ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అభ యాంజనేయ స్వామి, అయ్యప్పస్వాములకు పూజలు చేసి సాయంత్రం 4 గంటల తర్వాత తిరువీధి తిరువీధి నిర్వహించారు.

అల్లైన ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర - బూర్జ : మండలం లో అల్లైన ఎంపిటిసి సభ్యురాలు వావిలపల్లి శ్రీ రామ వరప్రసాదమ్మలి ఆదివారం మరణించారు. ఈమె తెలుగుదేశం పార్టీ తరుపున 1988 లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 2001 లో కూడా అలాగే 2021 లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో కూడా మూడవ సారి విజయం సాధించారు. ఈమె కుమారుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీతా రాంబాబు (రాంజీ) మాతృ వియోగం చెందడం తో ఈ విషాద వార్త తెలుకున్న మాజీ ప్రభుత్వ విప్, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవి కుమార్, లిరాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణం నాయుడులు రాంజీకి ఓదార్చి. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేశారు. ఈమె మృతి పార్టీకి తీరని లోటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ డి.భూములకు రెక్కలు

- మాయమైపోతున్న కొండలు, పోరంబోకు భూములు
- నిద్రావస్థలో రెవిన్యూ అధికారులు..!

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ కొండలకు, పోరంబోకు భూములకు రెక్కలొస్తున్నాయి.. గతంలో డి.పట్టాలు పొందిన వారు తమ భూములను యాదేచ్ఛగా లక్షలాది రూపాయలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మకాలు జరుపుతున్నారు. డి.పట్టా భూములను కొనుగోలు చేసిన రియల్ వ్యాపారులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇళ్ల స్థలాలుగా మార్చేస్తూ కోట్లాది రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉన్నా రాబోయే రోజుల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసే వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు. విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురై అమ్మకాలు సాగిపోతున్నాయి. కొనుగోలుదారులుంటే చెరువైనా, శ్మశానాలైనా, కొండలైనా అమ్మేస్తామని కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండడం విశేషం. వివరాల్లోకి వెళ్తే .. నెమలి నారాయణపురం గ్రామంలో సర్వే నెం.280/4లో గల 1.56 ఎకరాల భూమి రెవిన్యూ రికార్డుల్లో కొండ పోరంబోకు భూమిగా నమోదై ఉంది. దీనిని ఒక వ్యక్తి పేరున డి.పట్టా ఇచ్చినట్లు రెవిన్యూ రికార్డులు చూపిస్తున్నారు. పోరంబోకు భూమి అంటే కేవలం ఆ భూమి యజమాని పంటలు పండించుకొని బ్రతకడానికి అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. అయితే ప్రస్తుతం భూములు ధరలు అమాంతంగా పెరగడంతో వాటిని అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భూమిలో కొండలు, గుట్టలు, వెదురు చెట్లు ఉండగా ఏకంగా చదును చేస్తూ అమ్మకానికి పెట్టడం విశేషం. ఈ భూములు జిరాయితీ భూములని, ప్రభుత్వ భూముల రికార్డుల్లో నమోదై ఉందని, దీనిని తప్పించాలని ఇటీవల భూ హక్కుదారులు రెవిన్యూ కార్యాలయానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాము ఈ భూమి సాగు చేసుకుంటే మీడియా తమపై అక్కసు ప్రదర్శిస్తుందని, ఏకంగా సోషల్ మీడియా పత్రికల్లో వాదనలు వినిపించడం సార్వత్రా చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీకి చెందిన నలుగురు ద్వితీయ శ్రేణి నాయకులు ఈ తతంగాన్ని నడిపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. డి.పట్టా పొందిన రైతుల ఆవేదన కంటే వీరి బాధే ఎక్కువగా ప్రస్తుతం ఉందనేది జగమెరిగిన సత్యం. ఈ భూముల్లో ఎటువంటి తవ్వకాలు, అమ్మకాలు చేయవద్దని, మట్టిని అనుమతులు లేకుండా తీయవద్దని, రెవిన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి హెచ్చరించినా యాదేచ్ఛగా పనులు జరుగుతుండడం రెవిన్యూ లీలలపై గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి హస్తం కూడా ఈ వ్యవహారంలో ఉందనే వాదన వినిపిస్తుంది. క్రింది స్థాయి ఉద్యోగులు, ఒక విధమైన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తే పై అధికారి మాత్రం తమకు ఎందుకులే చందంగా వ్యవహరిస్తుండడం ఈ అనుమానాలకు

తావిస్తోంది. వాస్తవంగా సర్వే నెం. 280/4లో ఏం జరుగుతుందో నిగ్గు తేల్చాల్సింది అధికారులే. అయితే వారే ప్రేక్షక పాత్ర వహిస్తుండడం వారి చర్యలుపై అనుమానించే పరిస్థితులు వస్తున్నాయి. వెబ్ ల్యాండ్‌లో మల్లా అసిరినాయుడు పేరు ఉండగా పట్టాదారు పాసుపుస్తకంలో మల్లా వసంతులు పేరు నమోదై ఉంది. 1986లో మంజూరైన ఢి పట్టా భూములకు శిస్తు కడుతున్న రశీదులో పేరు అడ్రాసు లేకుండా ఉండడం గమనార్హం. రెవిన్యూ రికార్డుల్లో కొండ పోరంబోకుగా ఉన్న భూములు ఎస్.ఎల్.ఆర్‌లో మాత్రం ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిగానే నమోదై ఉంది.

తహశీల్దార్ వివరణ : ఈ విషయమై పలాస తహశీల్దార్ బి.మధుసూధనరావును వివరణ కోరగా కోండపోరంబోకు భూములకు సంబంధించి గతంలో ఢి.పట్టా మంజూరు చేయడం యాదార్ధమని, అయితే ఈ భూములను అమ్మకాలు జరిపినా, ఎవరైనా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.